క్లుప్తంగా

చిన్నారి నవ్యకు జైన్‌ల ఆర్థిక సాయం



నవ్య కుటుంబ సభ్యులకు 1.37లక్షల ఆర్థిక సాయాన్ని అందిస్తున్న జైన్ మత గురువులు

మొగల్తూరు: మండలంలోని కేపీ పాలెం నార్త్ గ్రామానికి చెందిన బీరా రమేష్ కుమార్తె నవ్య మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. దీంతో విషయం తెలుసుకున్న జైన మతస్తులు తమ ఔదార్యాన్ని చాటుకుంటూ నవ్య చికిత్స నిమిత్తం రూ.1.37 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో మత గురువులు మునిరాజ్ శ్రీ అభినందన్ చంద్ర సాగర్ జీ మహారాజ్, మునిరాజ్ సుపర్యా చంద్ర సాగర్ జీ, మునిరాజ్, సువిధి చంద్రద్ర సాగర్ మహారాజ్ పాల్గొన్నారు.

నేడు దొడ్డిపట్లలో గడపగడపకు మన ప్రభుత్వం

యలమంచిలి: మండలంలోని దొడ్డిపట్ల గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి నాలుగో రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

పౌష్టికాహారం పంపిణీ

పెనుగొండ: రక్తహీనత సమస్యకు పౌష్టికాహారంతో చెక్ పెట్టవచ్చని పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం పెనుగొండ పంచాయతీ వద్ద అంగన్‌వాడీలు పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించి పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్. ఎం.విజయకుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

పాలకొల్లు అర్బన్: రోటరీ యువజన మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఉల్లంపర్రు మాంటిస్సోరీ స్కూల్‌లో ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్ విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. జూనియర్స్, సీనియర్స్ విభాగంలో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు పెనుమాక రామమోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రావాడ సతీష్, కోశాధికారి ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, చందక రాము, మద్దాల వాసు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసం సీఎం జగన్ కృషి



పోడూరు: వద్దిపర్రులో ఫించను సొమ్ము అందజేస్తున్న గుడాల గోపి



పెనుమంట్ర: ఎస్.ఇల్లిందలపర్రులో లబ్ధిదారులకు పింఛన్‌లు అందజేస్తున్న ఎంపీపీ వాసురెడ్డి

పాలకొల్లు అర్బన్: పేదల కోసం నిరంతరం ఆలోచన చేసి వారికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మండలం పట్టణంలోని పలు వార్డులకు చెందిన లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన పింఛన్లను గురువారం అందజేశారు. భగ్గేశ్వరంలో 12 మందికి, లంకలకోడేరులో 43 మందికి, అరట్లకట్టలో 15 మందికి, చింతపర్రులో 53 మందికి, 1,2,3, 4,5,6వార్డులకు 53 మందికి కొత్త పింఛన్లు మంజూరు అయ్యాయి. వీరికి ఒక్కొక్కరికి రూ.2750 నగదును అందజేయడంతో లబ్ధిదారుల ముఖంలో ఆనందం వెల్లువిరిసింది. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, చింతలపూడి, దెందులూరు పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, ఎంబీసీ చైర్మన్ పెంట్ర వీరన్న, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు ఎం మైఖేల్‌రాజు, చందక సత్తిబాబు, సర్పంచ్‌లు చొప్పల రజని, వైస్ఎంపీపీ యన్నాబత్తుల నాగేశ్వరరావు, రుద్రరాజు శ్రీనివాసరాజు, గుమ్మాపు పెద్దిరాజు పాల్గొన్నారు. అలాగే దగ్గులూరులో వైఎస్సార్ బీమా చెక్కులను బాధితులకు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అందజేశారు. వైఎస్సార్ బీమా కింద మంజూరు అయిన ఆర్థిక సహాయాన్ని ఉండవల్లి వరలక్ష్మి, శిద్దాని దానమ్మలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున చెక్కులను గుడాల గోపి చేతుల మీదుగా అందజేశారు. దగ్గులూరులో 40 మందికి కొత్త పింఛన్లు అందజేశారు. అలాగే తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించడానికి 400 కుటుంబాలకు 1100 చెత్తబుట్టలను గోపి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం, ఉపసర్పంచ్ విశ్వనాథం పేరయ్య గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, ఎంపీటీసీ శాగా సత్యనారాయణ పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు పారదర్శకమైన పరిపాలన అందించడం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి అన్నారు. పెనుమదం, వద్దిపర్రు గ్రామాల్లో కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు గురువారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పింఛను సొమ్ము అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్‌లు తానేటి బాబూరావు, వడ్లపాటి రాజేంద్రప్రసాద్, సొసైటీ చైర్మన్ లు కొప్రపాటి వీరాస్వామి, డీటీడీసీ బాబు, ఎంపీటీసీ చుట్టుగుల్ల ఆంజనేయులు, ఉపసర్పంచ్ పితాని చిన్న, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, బొండపల్లి గిరిజ పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమం

పెనుగొండ: దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పార్టీలకతీతంగా సంక్షేమాన్ని అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని పెనుగొండ మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి అన్నారు. గురువారం ఇలపర్రు పంచాయతీ వద్ద నూతనంగా మంజూరైన పింఛన్లును పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు వేగిరాజు శ్రీనివాస రాజు, గుణపాటి సంజీవ రావు పాల్గొన్నారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి పింఛన్లు అందించడానికి మరోసారి పరిశీలన జరిపి పింఛన్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేశారని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. గురువారం కొత్త పింఛన్లును అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరక్టరు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, బాలం నాగేశ్వరరావు, దానియేలు, భవానీ పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

మొగల్తూరు: అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్ అందిస్తామని కాళీపట్నం తూర్పు ఎంపీటీసీ సభ్యురాలు తణుకుల వెంకట దుర్గ తెలిపారు. ఇప్పటికే గ్రామంలో సుమారు 332 మందికి పింఛన్‌లు అందిస్తుండగా నూతనంగా 18 మందికి మంజూరయ్యాయన్నారు. గురువారం పింఛన్ దారులు అందుబాటులో లేకపోవడంతో శుక్రవారం అందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తణుకుల వాసు, కవురు పెద్దిరాజు, తణుకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఏనుగువానిలంకలో

యలమంచిలి: లంచాలు, సిఫారసులకు తావులేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందని ఏనుగువానిలంక ఎంపీటీసీ సభ్యురాలు వినుకొండ ధనలక్ష్మి అన్నారు. ఏనుగువానిలంక గ్రామంలో నూతనంగా పింఛన్లు మంజూరైన 23 మంది లబ్ధిదారులకు గురువారం ఆమె సర్పంచ్ ఈద ప్రమీలతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వినుకొండ రవికుమార్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉల్లంపర్తి జాన్, గ్రామ సచివాలయ కన్వీనర్ మల్లుల కొండ వైఎస్సార్ సీపీ నాయకులు వినుకొండ రాంబాబు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: నెగ్గిపూడి గ్రామపంచాయితీ పరిధిలో ఇప్పటి వరకు 576 మందికి వివిధ రకాల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, కొత్తగా మరో 51 మందికి పింఛన్లు మంజూరు అయినట్లు గ్రామసర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి తెలిపారు. గురువారం కొత్తగా మంజూరైన వారికి ఆమె ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అల్లం భాస్కరరెడ్డి, మండల మాజీ కన్వీనర్ సత్తి విష్ణుకుమార్‌రెడ్డి, పెనుగొండ లక్ష్మినరసింహమూర్తి, వెలగల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. అలాగే ఎస్.ఇల్లిందలపర్రు గ్రామంలో గురువారం కొత్తగా మంజూరైన పింఛన్‌లను లబ్ధిదారులకు పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వనుం సూర్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు కర్రి శంకరశ్రీరామరెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరి వెంకట సూర్యభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

నమ్మిన వాళ్ల భ్రమలు తొలిగాయి



చిల్లే లావణ్య

పెనుగొండ: జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను నమ్మిన వాళ్ల భ్రమలు తొలగిపోయాయని ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య అన్నారు. వల్లూరులో విలేకర్లతో మాట్లాడుతూ స్కిల్ స్కాంలో ఏ 1 నిందితుడిగా ఉన్న చంద్రబాబుతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ జైలులో కలిసి పొత్తులను ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటి వరకూ వారు అంతర్గతంగా కలిసే ఉన్నా అభిమానులను భ్రమల్లో ఉంచారన్నారు. ఇపుడు వారి భ్రమలు తొలగిపోయాయన్నారు. ఎంతమంది కలిసినా వైఎస్సార్ సీపీ విజయం సాధించి, సీఎం జగన్ మరోసారి పాలన సాగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

చంద్రబాబు ప్రయోజనాల కోసమే పవన్

రాష్ట్రంలో చంద్రబాబు ప్రయోజనాల కోసమే జనసేన అధినేత పవన్ కల్యాణ్ పనిచేస్తున్నారని విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరక్టరు కొవ్వూరి వేణు మాధవ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ పొత్తు గురించి కొత్తగా చెప్పేదేముందని ప్రశ్నించారు. జనసైనికులకు పవన్ కల్యాణ్ అన్యాయం చేశారన్నారు.

చంద్రబాబుకు పవన్ అండా?

అవినీతి కేసుల్లో ఇరుక్కు పోయిన చంద్రబాబుకు మద్దతు ప్రకటించిన ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించడం విడ్డూరంగా ఉందని ములపర్రు సొసైటీ చైర్మన్ యాండ్ర మంగాదేవి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు అవినీతిని ప్రజలు అందరూ గమనించారన్నారు. దీంతో పాటు పవన్ కల్యాణ్ తీరును ప్రజలు గమనిస్తున్నారని వీరికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఉత్సవాల నిర్వహణపై సమీక్ష

నరసాపురం రూరల్: వినాయక చవితి పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ మనోహరాచారి అన్నా రు. స్థానిక డీఎస్పీ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఫాజిల్, కమిషనర్ వెంకటేశ్వరరావులతో కలిసి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చవితి ఉత్సవాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలను గురించి వివరించారు.

సమస్యలను పరిష్కరించి నివేదిక ఇవ్వాలి



నరసాపురం 4వ వార్డులో సమస్యలను తెలుసుకుంటున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

అధికారులకు చీఫ్‌విప్ ప్రసాదరాజు ఆదేశం

నరసాపురం రూరల్: ప్రజలు గడపకు సందర్శన సమయంలో తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించి తనకు నివేదికను అందజేయాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని 4వ వార్డు మాధవాయిపాలెం, పొన్నపల్లి ప్రాంతాల్లో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రోడ్లు, డ్రెయిన్, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ తదితర సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముదునూరి స్పందించి అధికారులను ఆదేశించారు. వార్డులో పొన్నాల వెంకటలక్ష్మి, పెదసింగు లక్ష్మిలకు సంపూర్ణ గృహ హక్కు పట్టాలను అందించారు. సంగాని లక్ష్మి గృహ నిర్మాణానికి బ్యాంకు రుణం కోసం, భర్త చనిపోయిన కొల్లు అమ్మాజీ బీమా సొమ్మును ఇప్పించాలని కోరారు. 4వ వార్డులో 9 లక్షలు జీజీఎం నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. పర్యటన అనంతరం వార్డులో నెలకొన్న సమస్యలపై ముదునూరి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రజలకు సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ, కౌన్సిలర్ మల్లాడి శేషవేణి, మల్లాడి బుజ్జి, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, తిరుమాని వెంకట నారాయణ, మూపితి స్వామి, గాడి శ్రీనివాస్, కోలా దుర్గారావు, డీఈఈ ఆర్.రమేష్‌బాబు, ఏఈఈలు భరత్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ స్కామ్‌లో చంద్రబాబుకు శిక్ష ఖాయం



మేకా శేషుబాబు

పాలకొల్లు అర్బన్: స్కిల్ స్కామ్‌లో యువతను మోసం చేసి కోట్లాది రూపాయలు దండుకున్న మాజీ సీఎం చంద్రబాబుకి శిక్ష పడడం ఖాయమని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు స్పష్టం చేశారు. పూలపల్లిలోని ఆయన స్వగృహంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. స్కీమ్‌లు ద్వారా స్కామ్‌లు చేసి రిమాండ్ ఖైదీగా రాజమండ్రి సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న చంద్రబాబుకి ప్రజల్లో సానుభూతి లేదన్నారు. ఈ కేసులో తీర్పు చెప్పిన జడ్జిపై తెలుగుదేశం కార్యకర్తలు విమర్శలు చేయడం సరికాదన్నారు. తరచూ జగన్ తప్పుబట్టే ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చంద్రబాబుకి కూడా అదే గతి పట్టిందని తెలుసుకోవాలన్నారు.

హిందీ భాష నేర్చుకోవడం ఎంతో ముఖ్యం



హిందీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకృష్ణ, ఉపాధ్యాయుడు కె.వెంకట నాగేశ్వరరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

పోడూరు: ప్రస్తుత రోజుల్లో అందరూ హిందీభాషను నేర్చుకోవడం ఎంతో ముఖ్యమని నాగార్జున యూనివర్సిటీ హిందీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకృష్ణ అన్నారు. పోడూరులోని కల్నల్ డీఎస్‌రాజు జెడ్పీ హైస్కూలులో గురువారం 'సుశీల హిందీ స్మారక్ నికేతన్' ఆధ్వర్యంలో హిందీ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయుడు మైలాబత్తుల రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రొఫెసర్ శ్రీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభలో యలమంచిలి మండలం శిరగారపల్లి జెడ్పీహైస్కూలు హిందీ టీచర్ కె.వెంకట నాగేశ్వరరావును ప్రొఫెసర్ శ్రీకృష్ణ, రాజశేఖర్, ఇతర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అలాగే పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రొఫెసర్ శ్రీకృష్ణ, ఎంఈఓ జీవీ విజయ కుమార్, హెచ్ఎం ఐ.జనార్దనరాజు, రాజశేఖర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, కె.రామ్మోహనరావు, కె.పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

శివదేవుని చిక్కాలలో..

పాలకొల్లు అర్బన్: హిందీ భాషా దినోత్సవాన్ని శివదేవునిచిక్కాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. హిందీ భాష ఆవశ్యకతను పాఠశాల హిందీ పండితులు జి నాగ సత్యకళ వివరించారు. పాఠశాల హెచ్ఎం పి.రాము, ఎస్ఎంసీ చైర్మన్ గూట్ల కుమార్ పాల్గొన్నారు.

ఏవీఎస్ఎస్ఎం పాఠశాలలో

పాలకొల్లు సెంట్రల్: స్థానిక ఏవీఎస్ఎస్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాలలో హిందీ దివస్ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్, పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు హిందీ దివస్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.విష్ణుమూర్తి, హిందీ ఉపాధ్యాయులు సీహెచ్ సరస్వతి, బీఎస్ రాజేశ్వరి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పెనుమంట్ర: నెగ్గిపూడి గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, సొసైటీ అధ్యక్షుడు అల్లం భాస్కరరెడ్డి గురువారం రూ. 4 వేలు ఆర్థిక సహాయం, 25 కిలోల బియ్యం అందజేశారు. అరుంధతీపేటకు చెందిన భారతిలక్ష్మి అనే పేద కుటుంబానికి చెందిన తాటాకిల్లు అగ్నికి ఆహుతైంది. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో ప్రభుత్వ సహకారం అందించడానికి కృషిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు సత్తి పరమేశ్వరరెడ్డి, తమనంపూడి శివకుమార్‌రెడ్డి, ఎ.సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు

పాలకొల్లు సెంట్రల్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పసుపులేటి చినబాబు వర్గీకరణ విషయంలో తాత్సారం తగదన్నారు. కార్యక్రమంలో కె.వరదరాజులు, ఎస్.విజయ్, పి.సుబ్బారావు, మాదాసు జైరావు పాల్గొన్నారు.